# VRO/VRA MODEL GRAND TEST

ప్రశ్నలు: 100 మొత్తం మార్కులు: 100 సమయం: 120 నిమిషాలు

---

**1.** భారతదేశంలో పూర్తిగా నిర్మూలించిన వ్యాధి ఏది?

1) మశూచి (Small Pox) 2) తట్టు (Chicken Pox)
3) కలరా 4) క్షయ

**2.** అత్యధిక రాష్ట్రాలతో సరిహద్దు ఉన్న రాష్ట్రమేది?

1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్ 3) హిమాచల్‌ప్రదేశ్ 4) హర్యానా

**3.** A అనే వ్యక్తి B కుమారుడు. C అనే వ్యక్తి B సోదరుడు. Aకు D సోదరుడు అయితే D తండ్రి ఎవరు?

1) B 2) C 3) B లేదా C 4) చెప్పలేం

**4.** కింది చిత్రాల్లో ప్రశ్నార్థకం గుర్తు దగ్గర వచ్చే చిత్రాన్ని గుర్తించండి.




Answer figures



1) 2) 3) 4)

**5.** భారత రాజ్యాంగం గుర్తించిన భారతీయ భాషలు ఎన్ని?

1) 14 2) 15 3) 18 4) 22

**6.** కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల సంక్రమించే వ్యాధి ఏది?

1) మెదడు వాపు 2) రేబిస్ 3) పోలియో 4) టెటనస్

**7.** వరకట్న నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1956 2) 1961 3) 1976 4) 1948

**8.** హిమోగ్లోబిన్‌లో ఉన్న ఖనిజం ఏది?

1) మెగ్నీషియం 2) ఇనుము 3) కోబాల్ట్ 4) మాంగనీస్

**9.** ఫ్యూజ్ వైరుగా ఉపయోగించే పదార్థానికి కిందివాటిలో ఏ లక్షణం ఉండాలి?

1) తక్కువ ద్రవీభవన స్థానం 2) ఎక్కువ ద్రవీభవన స్థానం
3) ఎక్కువ మృదుత్వం 4) ఎక్కువ నిరోధకత

www.eenadupratibha.net

**10.** 59, 48, 37, 27, ....... 73, 84, 95

1) 72 2) 17 3) 61 4) 25

**11.** ఒక 'బైట్' ......కు సమానం.

1) 2 బిట్స్ 2) 8 బిట్స్ 3) 16 బిట్స్ 4) 32 బిట్స్

**12.** అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?

1) సెప్టెంబరు 5 2) సెప్టెంబరు 8 3) నవంబరు 14 4) డిసెంబరు 10

**13.** భారతదేశ ప్రస్తుత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి.ఎ.జి.) ఎవరు?

1) వినోద్‌రాయ్ 2) శ్రీధరన్ 3) సోలీ సొరాబ్జీ 4) వాహనవతి

**14.** శ్రీనగర్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?

1) సట్లెజ్ 2) చినాబ్ 3) బియాజ్ 4) జీలం

**15.** హరిత విప్లవంలోని ప్రధానాంశమేది?

1) అధిక దిగుబడి (హెచ్.వై.వి.) వంగడాల వినియోగం

2) సస్య రక్షణకు రసాయనాలను, క్రిమిసంహారక మందులను వాడటం

3) నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం 4) పైవన్నీ

**16.** NATO (North Atlantic Treaty Organisation) ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?

1) జెనీవా 2) వాషింగ్టన్ 3) మనీలా 4) బ్రెసిల్స్

**17.** విక్రమ్ సారాభాయి అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

1) శ్రీహరికోట 2) బెంగళూరు 3) తిరువనంతపురం 4) అహ్మదాబాద్

**18.** ఒక చతురస్రాకార పొలంలో వ్యవసాయం చేయడానికి హెక్టారుకు రూ. 180 చొప్పున రూ. 720 ఖర్చవుతుంది. అయితే దాని భుజం పొడవు ఎంత?

1) 20 మీ. 2) 2 మీ. 3) 4 మీ. 4) 200 మీ.

**19.** పంచవర్ష ప్రణాళికల లక్ష్యమేమిటి?

1) జాతీయ ఆదాయాన్ని మెరుగుపరిచి జీవన ప్రమాణాలను పెంచడం

2) పేదరిక, నిరుద్యోగ నిర్మూలన

3) సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధిని సాధించడం

4) పైవన్నీ

**20.** ఒక దీర్ఘ చతురస్రం పొడవును 20% పెంచి, వెడల్పును 20% తగ్గిస్తే దాని వైశాల్యంలో మార్పు శాతం ఎంత?

1) 4% పెరుగుతుంది 2) 4% తగ్గుతుంది

3) 44% పెరుగుతుంది 4) ఏ మార్పూ ఉండదు

**21.** ఒక వ్యక్తి కొంతదూరాన్ని 60 కి.మీ./గం. వేగంతో వెళ్లి తిరిగి 40 కి.మీ./గం. వేగంతో బయలుదేరిన స్థానాన్ని చేరుకున్నాడు. అయితే ఆ వ్యక్తి మొత్తం ప్రయాణించిన దూరంలో సరాసరి వేగం ఎంత?

1) 58 కి.మీ./గం. 2) 50 కి.మీ./గం. 3) 45 కి.మీ./గం. 4) 48 కి.మీ./గం.

www.eenadupratibha.net

**22.** మొదటి 25 బేసి సంఖ్యల సరాసరి ఎంత?

1) 30 2) 12.5 3) 24 4) 25

**23.** కిందివాటిలో క్రీడలకు సంబంధించిన పురస్కారం ఏది?

1) సరస్వతీ సమ్మాన్ 2) అర్జున పురస్కారం

3) భట్నాగర్ పురస్కారం 4) దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

**24.** 2012 ఒలింపిక్ క్రీడలు త్వరలో ఏ దేశంలో జరగనున్నాయి?

1) చైనా 2) ఫ్రాన్స్ 3) ఇంగ్లండ్ 4) భారత్

**25.** రాము తన సాధారణ వేగంలో $\frac{5}{7}$ వంతు వేగంతో ప్రయాణించడం వల్ల 18 నిమిషాల ఆలస్యంగా తన స్కూల్‌కు చేరుకున్నాడు. అయితే రాము సాధారణ వేగం ఎంత?

1) 45 నిమిషాలు 2) 45 సెకన్లు 3) $\frac{5}{9}$ నిమిషాలు 4) $\frac{9}{5}$ నిమిషాలు

**26.** 120 మీటర్ల పొడవున్న రైలు 150 మీటర్ల పొడవున్న బ్రిడ్జి పైన 54 కి.మీ./గం. వేగంతో ప్రయాణిస్తే, ఎన్ని సెకన్లలో బ్రిడ్జిని దాటగలదు?

1) 54 2) 18 3) 15 4) 20

**27.** పౌరులకు ప్రభుత్వ సేవలను సులభంగా, వేగంగా అందజేసే 'మీ సేవ' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?

1) గోల్కొండ 2) నాగార్జునసాగర్ 3) కర్నూలు 4) తిరుపతి

**28.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన రూపాయికే కిలో బియ్యం పథకం రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూర్చనుంది?

1) 1.5 కోట్లు 2) 2.25 కోట్లు 3) 2.5 కోట్లు 4) 3.5 కోట్లు

**29.** సూర్యుడిలోని శక్తికి మూలాధారం ఏది?

1) కేంద్రక విచ్ఛిత్తి 2) రేడియో ధార్మిక విచ్ఛిన్నం

3) కేంద్రక సంలీనం 4) పైవేవీ కావు

**30.** ప్రస్తుత కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖామంత్రి ఎవరు?

1) వీరప్ప మొయిలీ 2) కపిల్ సిబల్ 3) ఆనంద్‌శర్మ 4) గులాంనబీ ఆజాద్

**31.** ఫెడరేషన్ కప్ ఏ క్రీడకు సంబంధించింది?

1) క్రికెట్ 2) హాకీ 3) టెన్నిస్ 4) ఫుట్‌బాల్

**32.** లోక్‌సభ, రాష్ట్ర విధానసభల ఎన్నికల్లో ఓటు వేయడానికి కావాల్సిన కనీస వయసు ఎంత?

1) 21 సంవత్సరాలు 2) 18 సంవత్సరాలు

3) 18 సంవత్సరాల లోపు 4) 25 సంవత్సరాలు

**33.** పశువుల్లో గొంతు, గాలికుంటు వ్యాధి రావడానికి కారణం ఏమిటి?

1) బ్యాక్టీరియా 2) ఫంగి 3) వైరస్ 4) పాముకాటు

www.eenadupratibha.net

**34.** A, B, C వరుసగా రూ. 8000/-, 16,000/- 4,000/-లతో ఒక భాగస్వామ్య వ్యాపారాన్ని ప్రారంభించారు. సంవత్సరం చివర వారి వాటాలు పంచుకుంటే 'C' కి 5,000/- లాభం వచ్చింది. అయితే మొత్తం లాభం ఎంత?

1) రూ. 10,000 2) రూ. 20,000 3) రూ. 35,000 4) రూ. 30,000

**35.** ఏ తేదీని ప్రపంచ పర్యాటక దినోత్సవంగా పాటిస్తారు?

1) సెప్టెంబరు 27 2) జనవరి 25 3) అక్టోబరు 2 4) జులై 11

**36.** 2011 నోబెల్ సాహిత్య పురస్కారం ఎవరికి లభించింది?

1) థామస్ ట్రాన్స్‌స్ట్రోమర్ 2) థామస్ సార్జెంట్

3) క్రిస్టఫర్ సిమ్స్ 4) ఆడమ్‌రీస్

**37.** ఒక ప్రదేశంలో కొన్ని నెమళ్లు, కుందేళ్లు ఉన్నాయి. వాటి మొత్తం తలల సంఖ్య 70. వాటి మొత్తం కాళ్ల సంఖ్య 200. అయితే మొత్తం కుందేళ్లు ఎన్ని?

1) 20 2) 30 3) 40 4) 50

**38.** 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 2005 2) 2006 3) 2007 4) 2009

**39.** సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్.) ఎప్పటి నుంచి అమల్లో ఉంది?

1) 1975 - 76 2) 1978 - 79 3) 1980 - 81 4) 1994 - 95

**40.** కమల్ అమలతో "నేను కిందటి ఏడాది ఎన్నికల్లో మా మేనత్త తండ్రి భార్య ఒకే ఒక్క కోడలు (Daughter-in-law) భర్త మీద ఓడిపోయాను" అని అన్నాడు. అయితే కమల్ ఎవరి మీద ఓడిపోయాడు?

1) బాబాయి/ పెద్దనాన్న 2) మామ

3) నాన్న 4) అమ్మ

**41.** ఎలుకల మందులో సామాన్యంగా ఉండే రసాయన పదార్థం ఏది?

1) పొటాషియం సైనైడ్ 2) సోడియం నైట్రేట్

3) అమ్మోనియా 4) జింక్ ఫాస్ఫైడ్

**42.** ఎరువుల ద్వారా మొక్కలకు అందే అవసరమైన మూడు మూలకాలు ఏవి?

1) జింక్, పొటాషియం, ఫాస్ఫరస్ 2) పొటాషియం, నైట్రోజన్, ఫాస్ఫరస్

3) నైట్రోజన్, కాపర్, పొటాషియం 4) మిథైల్ ఐసోసైనేట్

**43.** ఒక ప్రత్యేక కోడ్ భాషలో MANDAL ను 415413 గా రాస్తే అదే కోడ్ భాషలో VILLAGE ని ఏ విధంగా రాస్తారు?

1) 4133113 2) 2122134 3) 3124175 4) 4933175

**44.** రక్తం గడ్డకట్టడానికి కారణమైన విటమిన్ ఏది?

1) A 2) $B_{12}$ 3) C 4) K

www.eenadupratibha.net

**45.** స్టెయిన్‌లెస్ స్టీల్ ఏయే ధాతువుల మిశ్రమం?

1) ఇనుము, నికెల్ 2) ఇనుము, క్రోమియం, నికెల్
3) ఇనుము, క్రోమియం, జింక్ 4) ఇనుము, మాంగనీస్

**46.** ఒక నిమిషంలో $\frac{3}{7}$ వంతు బక్కెట్ నిండింది. బక్కెట్‌లో మిగతా భాగం నిండటానికి ఎంత సమయం పడుతుంది?

1) $\frac{7}{3}$ నిమిషాలు 2) $\frac{4}{3}$ నిమిషాలు 3) 21 నిమిషాలు 4) 2 నిమిషాలు

**47.** 2011 జనగణన ప్రకారం భారతదేశ మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా శాతం ఎంత?

1) 28.61 శాతం 2) 37.7 శాతం 3) 31.16 శాతం 4) 27.52 శాతం

**48.** ఇందిరమ్మ పథకం ఏ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించింది?

1) గ్రామీణ ప్రాంతాలు 2) నమూనా పట్టణ ప్రాంతాలు
3) మెట్రోపాలిటన్ నగరాలు 4) గ్రామీణ, నమూనా పట్టణ ప్రాంతాలు

**49.** $\frac{9}{11}, \frac{7}{9}, \frac{5}{6}, \frac{4}{5}, \frac{11}{13}$ లను ఆరోహణ క్రమంలో రాస్తే 4వ పెద్ద భిన్నం ఏది?

1) $\frac{4}{5}$ 2) $\frac{5}{6}$ 3) $\frac{11}{13}$ 4) $\frac{9}{11}$

**50.** రవి 14 ఏప్రిల్ 1985 శుక్రవారం రోజు పుడితే, 1989లో అతడి పుట్టినరోజు ఏ రోజున వస్తుంది?

1) గురువారం 2) శుక్రవారం
3) శనివారం 4) బుధవారం

**51.** ఒక మైదానంలోని గడ్డిని రాము $x$ గంటల్లో కోయగలడు. 2 గంటల తర్వాత వర్షం మొదలైతే, కోయ లేని మైదాన భాగం ఎంత?

1) $2-\frac{x}{x}$ 2) $\frac{x}{2}$ 3) $x-\frac{2}{x}$ 4) చెప్పలేం

**52.** ఒక నిచ్చెనను గోడ నుంచి 8 మీటర్ల దూరం ఉంచారు. అది భూమి నుంచి 15 మీటర్ల ఎత్తుకు చేరింది. అయితే నిచ్చెన పొడవు ఎంత?

1) 23 మీ. 2) 7 మీ. 3) 17 మీ. 4) 179 మీ.

**53.** జనని సురక్ష పథకం దేనికి సంబంధించింది?

1) గర్భిణులకు వ్యవస్థీకృత వైద్యశాలలో ప్రసూతి సౌకర్యాలను కల్పించడం.
2) పాలిచ్చే తల్లులకు, శిశువులకు పోషకాహారాన్ని సమకూర్చడం.
3) సంతానంలేని మహిళలకు టెస్ట్‌ట్యూబ్ బేబీల సౌకర్యం.
4) గర్భిణులకు సెలవులను మంజూరు చేసి, వేతనాన్ని చెల్లించడం

www.eenadupratibha.net

**54.** రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ అనే పథకం దేనికి సంబంధించింది?

1) ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడం

2) సెకండరీ పాఠశాల విద్యను అభివృద్ధి పరచడం

3) వయోజన విద్యా కేంద్రాలను అభివృద్ధి చేయడం

4) బ్రిడ్జి స్కూళ్లను ఏర్పాటు చేయడం

**55.** 0.3 : 0.006 =

1) 500 : 1 2) 5 : 1 3) 50 : 1 4) 5000 : 1

**56.** తల్లీకూతుళ్ల వయసుల మొత్తం ప్రస్తుతం 56 సంవత్సరాలు. 4 సంవత్సరాల తర్వాత తల్లి వయసు కూతురి వయసుకు 3 రెట్లయితే తల్లి ప్రస్తుత వయసు ఎంత (సంవత్సరాల్లో)?

1) 44 2) 48 3) 16 4) 47

**57.** EMRI (Emergency Management & Research Institute) దేనికి సంబంధించింది?

1) 108 సేవలు 2) 104 సేవలు 3) అభయహస్తం 4) ఇందిరమ్మ

**58.** స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ యోజన అనే పథకం ఎవరికి ఉద్దేశించింది?

1) దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు స్వయం ఉపాధి సౌకర్యాలను కల్పించడం.

2) గ్రామీణ నిరుపేద కుటుంబాలకు రోజువారీ వేతన పనిని కల్పించడం.

3) స్వయం సహాయక బృందాలకు S H G ఆర్థిక సహాయం కల్పించడం 4) పైవన్నీ

**59.** కిందివాటికి అర్థవంతమైన క్రమాన్ని సూచించండి.

1) కథ 2) సమీక్ష 3) పుస్తకం 4) ఆలోచన పథకం 5) రచయిత

1) 1-2-4-5-3 2) 4-1-3-2-5 3) 5-4-1-3-2 4) 3-2-4-1-5

**60.** సాధారణ వడ్డీ ప్రకారం కొంత అసలు 3 సంవత్సరాల చివర రూ. 3080 అయ్యింది. అదే అసలు 5 ఏళ్ల చివర రూ. 3400 అయితే అసలు ఎంత?

1) రూ. 2500 2) రూ. 2550 3) రూ. 2600 4) రూ. 2700

**61.** రూ. 10,000 లపై 5% వడ్డీరేటు చొప్పున 2 సంవత్సరాలకు బారువడ్డీ, చక్రవడ్డీల మధ్య భేదం ఎంత?

1) రూ. 125 2) రూ. 525 3) రూ. 75 4) రూ. 25

**62.** రాము పాఠశాల నుంచి పడమరకు 3 కి.మీ. నడిచి కుడివైపు తిరిగి 2 కి.మీ. ప్రయాణించి, మళ్లీ ఎడమవైపు తిరిగి 3 కి.మీ., చివరగా మళ్లీ ఎడమవైపు తిరిగి 10 కి.మీ. ప్రయాణించాడు. అయితే రాము పాఠశాల నుంచి ఎంతదూరంలో, ఏ దిక్కులో ఉన్నాడు?

1) 10 కి.మీ. నైరుతి 2) 18 కి.మీ. నైరుతి 3) 10 కి.మీ. దక్షిణం 4) 6 కి.మీ. వాయువ్యం

**63.** ఉపాంత రైతు అంటే ఎవరు?

1) ఒక హెక్టారు కంటే తక్కువ భూమి ఉన్న రైతు

2) రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమి ఉన్న రైతు

3) అయిదు హెక్టార్ల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతు

4) పది హెక్టార్ల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతు

www.eenadupratibha.net

64. ఆర్గానిక్ వ్యవసాయం దేనికి సంబంధించింది?
 1) జీవ సంబంధ ఎరువుల వినియోగం
 2) జీవ సంబంధ క్రిమి సంహారక మందుల వినియోగం
 3) పర్యావరణ స్నేహపూర్వక (Eco-friendly) వ్యవసాయ పద్ధతులు, జీవ వైవిధ్య పరిరక్షణా వ్యవసాయ పద్ధతులు
 4) పైవన్నీ

65. ఐక్యరాజ్య సమితిలోని భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశాలు ఎన్ని?
 1) 5  2) 8  3) 10  4) 15

66. కిందివాటిలో విటమిన్ A ఎక్కువగా ఉండే ఆహార పదార్థం ఏది?
 1) క్యారట్  2) పాలకూర  3) వెన్న  4) అన్నీ

67. MGNREGA ప్రకారం దినసరి వేతనం ఏ ప్రాతిపదికన చెల్లిస్తారు?
 1) వారం  2) నెల  3) రోజు  4) 100 రోజులకు ఒకేసారి

68. ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం రెవెన్యూ మండలాలు ఎన్ని?
 1) 1105  2) 1112  3) 1058  4) 1128

69. కిందివాటిలో వీఆర్ఓ విధి ఏమిటి?
 1) గ్రామ రికార్డులను, అకౌంట్స్‌ను సక్రమంగా నిర్వహించడం
 2) భూమి శిస్తును, సెస్సులను వసూలు చేయడం
 3) భూముల సర్వే రాళ్లను తనిఖీ చేయడం
 4) పైవన్నీ

70. ఆంధ్రప్రదేశ్ భూ పరిమితి చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
 1) 1-4-1973  2) 15-8-1973  3) 1-1-1974  4) 1-1-1975

71. గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో లబ్ధిదారులను ఎవరు గుర్తిస్తారు?
 1) గ్రామ పంచాయతీ సర్పంచ్  2) గ్రామ వార్డు సభ్యులు
 3) గ్రామ సభ  4) గ్రామ రెవెన్యూ అధికారి

72. ఆగ్నేయ రైల్వే మండల ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?
 1) కోల్‌కతా  2) భువనేశ్వర్  3) చెన్నై  4) బెంగళూరు

73. బల్ల : కలప : : ఉంగరం : ?
 1) బంగారం  2) వెండి  3) ఆభరణం  4) లోహం

74. లౌకిక రాజ్యమంటే ఏమిటి?
 1) మతాతీత రాజ్యం  2) రాజ్యానికి అధికార మతం లేకుండా ఉండటం
 3) రాజ్యం ఏ మతాన్ని ప్రత్యేకించి పోషించకుండా ఉండటం  4) పైవన్నీ

75. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సంఖ్య ప్రస్తుతం ఎంత?
 1) 2940  2) 3260  3) 4860  4) 2150

www.eenadupratibha.net

**76.** పశుక్రాంతి పథకం దేనికి సంబంధించింది?
1) పాడిపశువుల అభివృద్ధి 2) గొర్రెల పెంపకం
3) మేకల పెంపకం 4) పైవన్నీ

**77.** డ్వాక్రా పథకం ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1980 2) 1982 3) 1984 4) 1988

**78.** ఇందిరా జలప్రభ పథకం కింద సహాయం పొందే లబ్ధిదారులు ఏ వర్గానికి చెందినవారు?
1) షెడ్యూల్డ్ కులాలు, తెగలు 2) దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అన్ని వర్గాలు
3) అల్ప సంఖ్యాక వర్గాలు 4) మాజీ సైనిక ఉద్యోగులు

**79.** ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసం అమలవుతున్న పథకం ఏది?
1) రచ్చబండ 2) పొలంబాట
3) రాజీవ్ యువకిరణాలు 4) ప్రజల వద్దకు పాలన

**80.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.
1) 41, 43 2) 89, 91 3) 71, 73 4) 29, 31

**81.** జీరోవడ్డీ పథకం కింద పంటరుణాలు తీసుకుని సకాలంలో చెల్లించే రైతులకు ఎంత గరిష్ఠ రుణం వరకు ఈ సదుపాయం లభిస్తుంది?
1) రూ. 50,000 2) రూ. 10,000 3) రూ. 75,000 4) రూ. 1,00,000

**82.** ఒక అందాల పోటీలో సగం మంది న్యాయనిర్ణేతలు కుమారి 'A' కు, 2/3 వ వంతు మంది కుమారి 'B' కు ఓటు వేశారు. 10 మంది ఇద్దరికి, ఆరుగురు ఎవ్వరికీ ఓటు వేయలేదు. అయితే మొత్తం న్యాయనిర్ణేతలు ఎందరు?
1) 24 2) 27 3) 22 4) 25

**83.** ఒక తరగతిలో 50 మంది విద్యార్థులకు అర్థమెటిక్స్ అంటే ఇష్టం, 30% మంది విద్యార్థులకు రీజనింగ్ అంటే ఇష్టం. 20% మందికి రెండూ ఇష్టం. అర్థమెటిక్స్‌ను మాత్రమే ఇష్టపడేవారు 120 మంది అయితే రీజనింగ్‌ను మాత్రమే ఇష్టపడేవారు ఎందరు?
1) 30 2) 36 3) 40 4) 42

**84.** ఒక పరీక్షలో 30% మార్కులు పొందిన విద్యార్థి 10 మార్కుల తేడాతో పరీక్ష తప్పాడు. అదే పరీక్షలో 35% మార్కులు పొందిన అభ్యర్థి పాస్‌మార్కుల కంటే 5 మార్కులు ఎక్కువగా సంపాదించాడు. అయితే పాస్ మార్కులు ఎన్ని?
1) 35 2) 75 3) 100 4) 40

**85.** 10 నిమ్మకాయల అమ్మిన వెల, 15 నిమ్మకాయల కొన్న వెలకు సమానమైతే నష్టమా, లాభమా ఎంత శాతం?
1) 50% నష్టం 2) 65% లాభం 3) 50% లాభం 4) 25% లాభం

**86.** ఒక వ్యాపారి రెండు వస్తువులను ఒక్కోదాన్ని రూ. 24,000 లకు అమ్మాడు. మొదటిదానిపై 20% లాభం రెండోదానిపై 20% నష్టం వచ్చింది. అయితే మొత్తం వ్యవహారంలో అతడికి లాభమా, నష్టమా ఎంతశాతం?
1) 4% లాభం 2) 4% నష్టం 3) 5% నష్టం 4) లాభం రాదు నష్టం రాదు

www.eenadupratibha.net

**87.** పుస్తకం ప్రకటన వెల రూ. 90. దాన్ని రూ. 72 కు అమ్మితే డిస్కౌంట్ శాతం ఎంత?

1) 18% 2) 25% 3) 50% 4) 20%

**88.** ముగ్గురు పురుషులు, నలుగురు స్త్రీలు ఒక గోడను 62 రోజుల్లో కట్టగలరు. అదే గోడను 12 మంది పురుషులు, 15 మంది స్త్రీలు కలిసి ఎన్నిరోజుల్లో కట్టగలరు?

1) 2 2) 4 3) 6 4) 8

**89.** A, B లు ఇద్దరు కలిసి ఒక పనిని 3 రోజుల్లో పూర్తిచేయగలరు. 'A' ఆ పనిని 4 రోజుల్లో పూర్తిచేస్తే, 'B' ఒక్కడు అదే పనిని ఎన్నిరోజుల్లో పూర్తి చేస్తాడు?

1) 10 2) 12 3) 21 4) 8

**90.** ఒక దుకాణదారుడు 12 రోజులకు మొత్తం రూ. 504 సంపాదించాడు. అతడు మొదటి 6 రోజులకు రూ. 240 సంపాదిస్తే మిగిలిన 6 రోజుల్లో అతడి సగటు సంపాదన ఎంత?

1) రూ. 42 2) రూ. 43 3) రూ. 44 4) రూ. 45

**91.** రూ. 5000 లపై 4% వడ్డీరేటు చొప్పున రెండేళ్లలో అయ్యే చక్రవడ్డీ ఎంత?

1) రూ. 1200 2) రూ. 1224
3) రూ. 1264 4) రూ. 1300

**92.** ఒక వృత్తాకార స్థలం వ్యాసార్ధం 10 మీ. ఒక మీటర్ వెడల్పున్న బాటను దాని చుట్టూ బయట వేశారు. అయితే ఆ బాట వైశాల్యం ఎంత?

1) 66 చ.మీ. 2) 44 చ.మీ. 3) 68 చ.మీ. 4) 64 చ.మీ.

**93.** అక్టోబరు విప్లవం దేనికి సంబంధించింది?

1) రష్యా విప్లవం (సోవియట్ యూనియన్) 2) ఫ్రెంచ్ విప్లవం
3) అమెరికా విప్లవం 4) ఇంగ్లిష్ విప్లవం

**94.** బెంగాల్ విభజనకు నిరసనగా ప్రారంభమైన జాతీయ ఉద్యమమేది?

1) క్విట్ ఇండియా 2) ఉప్పు సత్యాగ్రహం
3) సహాయ నిరాకరణోద్యమం 4) వందేమాతర ఉద్యమం

**95.** 3 మీ., 4 మీ., 5 మీ. భుజాలుగా ఉండే త్రిభుజ వైశాల్యం ఎంత?

1) 4 మీ. 2) 5 మీ. 3) 6 మీ. 4) 9 మీ.

**96.** ఒక శంకు ఆకార గుడారం వ్యాసార్ధం 7 మీ. దాని ఏటవాలు ఎత్తు 12 మీ. అయితే ఆ గుడారాన్ని కప్పడానికి ఎంత బట్ట అవసరం?

1) 48 మీ$^2$ 2) 84 మీ$^2$ 3) 246 మీ$^2$ 4) 264 మీ$^2$

**97.** ఒక ఘనం ఘనపరిమాణం 125 సెం.మీ.$^3$ అయితే దాని సంపూర్ణతల వైశాల్యం ఎంత?

1) 125 సెం.మీ$^2$ 2) 100 సెం.మీ$^2$ 3) 150 సెం.మీ$^2$ 4) 152 సెం.మీ$^2$

**98.** భారతదేశంలో గోధుమ పంటను అత్యధికంగా పండించే రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) హర్యానా
3) ఉత్తరప్రదేశ్ 4) మహారాష్ట్ర

www.eenadupratibha.net

**99.** డీఎన్ఏ అణువు నమూనాను ఆవిష్కరించిన శాస్త్రవేత్త ఎవరు?

1) వాట్సన్, క్రిక్ 2) హరగోవింద ఖొరానా 3) స్వామినాథన్ 4) జె.సి బోస్

**100.** 'ఆపరేషన్ ఫ్లడ్' పథకం దేనికి సంబంధించింది?

1) వరదల నివారణ 2) పాల ఉత్పత్తి

3) రక్షిత మంచినీటి పథకం 4) పైవేవీకావు

## సమాధానాలు

1–1; 2–2; 3–4; 4–2; 5–4; 6–4; 7–2; 8–2; 9–1; 10–1; 11–2; 12–2; 13–1; 14–4; 15–4; 16–4; 17–3; 18–4; 19–4; 20–2; 21–4; 22–4; 23–2; 24–3; 25–1; 26–2; 27–4; 28–2; 29–3; 30–4; 31–4; 32–2; 33–3; 34–3; 35–1; 36–1; 37–2; 38–3; 39–1; 40–3; 41–4; 42–2; 43–4; 44–4; 45–2; 46–2; 47–3; 48–4; 49–2; 50–4; 51–3; 52–3; 53–1; 54–2; 55–3; 56–1; 57–1; 58–1; 59–3; 60–3; 61–4; 62–1; 63–1; 64–4; 65–1; 66–4; 67–1; 68–4; 69–4; 70–4; 71–3; 72–1; 73–4; 74–4; 75–1; 76–1; 77–2; 78–1; 79–1; 80–2; 81–4; 82–1; 83–3; 84–3; 85–3; 86–2; 87–4; 88–4; 89–2; 90–3; 91–2; 92–1; 93–1; 94–4; 95–3; 96–4; 97–3; 98–3; 99–1; 100–2.

www.eenadupratibha.net